APTEL/25/A2843

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు పత్రిక

సంపుటి :01 సంచిక :40 ప్రకాశం మంగళవారం 04-11-2025 పేజీలు:4 వెల:2/-

క్రైం కౌంటర్

రిపోర్టర్లు కావలెను

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349

## ప్రతినిధుల సమావేశము




ఆడిట్, ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతినిధుల సమావేశము

ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, ఢిల్లీలోని పార్లమెంట్ హౌస్‌లోని కమిటీ హాల్‌లో గృహ , పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం సోమవారం జరిగింది.కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలోఆదాయపు పన్ను విభాగంలో శోధన స్వాధీనం అసెస్మెంట్లపై పనితీరు ఆడిట్" సి అండ్ ఏ జీని వేదిక నం. 14, 2020 ఆధారంగా) విషయమై, ఆడిట్ ఆర్థిక మంత్రిత్వశాఖ (రెవెన్యూ విభాగం) ప్రతినిధులునిర్వహించిన సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రూ50వేలు ఆర్థిక సహాయం



రవితేజ కుటుంబ సభ్యులకు రూ50వేలు ఆర్థిక సహాయం అందజేత

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,స్కంధపురి సేవా సమితి ఆధ్వర్యంలో కందుకూరు కు చెందిన తోకల.రవి తేజ ఇటీవలి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంధర్బంగా సహాయ స్ఫూర్తితో పలువురు దాతలు రూ.40,000/- సహాయం అందించారు స్కంధపురి సేవా సమితి తరుపున రూ.10000 /- మొత్తం రూ.50000/- ఒంగోలులోని సంఘమిత్ర హాస్పిటల్ లో కుటుంబ సభ్యులను స్కంధపురి సేవా సమితి చైర్మన్ పువ్వాడి. మౌనిక కలిసి పరామర్శించి ఈ సహాయ నగదును అందజేశారు.

## కలపాలి వినతిపత్రం..



### కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంజిల్లాలో కలపాలి వినతిపత్రం..

క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూ రు, నియోజకవర్గంను మునుపుటి మాదిరిగానే ప్రకాశం జిల్లాలో కలపాలనే నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను వినతి పత్రం ద్వారా తెలియజేస్తున్నాము అని వైఎస్ఆర్సిపి నాయకులు అన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం లో సబ్ కలెక్టర్ ను కలిసి కందుకూరు నియోజకవర్గంలో రామాయపట్నం పోర్టు ఉన్నందున శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉంచాలనా? ప్రకాశంలో కలపాలనా? అనే చర్చ జరుగుతున్నట్లు ప్రముఖ దినపత్రికలో పెద్ద ఎత్తున వార్త వచ్చినది. దీనివలన నియోజకవర్గంలోని ప్రజలకు పలు అనుమానాలు తలెత్తుతున్నాయి అని నెల్లూరు జిల్లాలోనే కందుకూరు నియోజకవర్గాన్ని ఉంచుటవలన నియోజకవర్గ ప్రజలు పలు ఇబ్బందులకు గురి అవుతారని తెలిపారు.

2 లో

# ఏపీకి మరో భారీ ప్రాజెక్టు..



**◘ రూ.9,910 కోట్లతో..**

**◘ ఆ జిల్లా రూపురేఖలు మారతాయ్.!**

ఏపీకి మరో భారీ ప్రాజెక్టు రానుంది. కర్నూలు జిల్లాలో హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ ప్రాజెక్టును గ్రీన్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఎవ్రెన్ సంస్థ చేపట్టనుంది. ఈ క్రమంలోనే గ్రీన్‌ఫీల్డ్‌కు రూ.7500 కోట్లు నిధులు మంజూరు చేస్తూ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయం తీసుకుంది. దీంతో ఈ ప్రాజెక్టు ఏర్పాటులో వేగం పెరగనుంది. ఈ ప్రాజెక్టు కింద కర్నూలు జిల్లాలో సౌర, పవన్ విద్యుత్ ఉత్పత్తి జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. క్లీన్ ఎనర్జీ (శుద్ధఇంధనం) రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగంలో ఏపీని హబ్‌గా మార్చాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కీలక అడుగు పడింది. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (REC) రూ.7,500 కోట్ల నిధులను మంజూరు చేసింది. రూ.9,9010 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తి.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ ప్రాజె క్టును బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ప్రారంభించిన ఎవ్రెన్ సంస్థ చేప ట్టనుంది. మరోవైపు ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల లండన్‌లో పర్య టించారు. ఆగస్టు నెలలో లండన్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీ తోనారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. మరోవైపు బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రపం చంలోని అతిపెద్ద ఆల్టర్నేటివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ మేనేజర్లలో ఒకటి. బ్రూక్ ఫీల్డ్ ప్రపం చవ్యాప్తంగా దాదాపు 46 GW ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ, 200 GW పైప్‌లైన్ సామర్థ్యం కలిగి ఉంది. మరోవైపు కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది. అలాగే కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది. మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది. 2025-2030 సంవత్సరాల మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తించనుంది .

## రాష్ట్రస్థాయి కబడ్డి పోటీ



రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలకు వలేటివారిపాలెం విద్యార్థి

వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,ఒంగోలు లో మినీ స్టేడియంలో కబడ్డి సబ్ జూనియర్స్ సెలక్షన్స్ కబడ్డి అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగింది. సెలక్షన్స్ లో జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు భారీగా పాల్గొన్నారు.ఈ సెలక్షన్స్ లోకందుకూరు నియోజకవర్గం వలేటివారిపాలెం హైస్కూల్ కు చెందిన 10వ తరగతి చదువుతున్న మర్రి మని విష్ణువర్ధన్ రాష్ట్రస్థాయి పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా నుండి ఎంపిక అయ్యారని పి డి కే ఐజాక్ తెలిపారుక్రీడాకారులు సోమవారం నుండి మార్కాపురం హైస్కూల్ కోచింగ్ క్యాంపు లో పాల్గొని ఏడవ తేదిన కర్నూల్ లో జరుగు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు ఈ సందర్భంగా విద్యార్థి మనీ విష్ణువర్ధన్ ను పలువురు అభినందించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయనీ,ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో ఇంకా ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలను తెలియజేసి క్యాంపుకు వెళ్లారు.

## రెడ్డి సంక్షేమ సేవా







క్రైమ్ కాంటర్ న్యూస్ .. ప్రకాశం జిల్లా.....

రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జంక్షన్ లో (ప్రాంగణంలో) మార్కెట్ యార్డ్ చైర్మన్ అయినటువంటి మాలపాటి వెంకటరెడ్డి , రెడ్డి సంఘం సభ్యులు చేతులమీదుగా సుమారు 50 మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, కర్ణ నరసింహారెడ్డి, వెన్న వెంకట్ రెడ్డి, తిరుమలరెడ్డి రామిరెడ్డి, కుందూరు రమణారెడ్డి,గుంటక భాస్కర్ రెడ్డి,కందుల లక్ష్మిరెడ్డి, చదలవాడ రామిరెడ్డి,దుగ్గెంపూడి జయరామిరెడ్డి మరియు రెడ్డి సోదరులు పాల్గొన్నారు.....

# కలపాలి వినతిపత్రం..



## కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశంజిల్లాలో కలపాలి వినతిపత్రం..

కందుకూరు నియోజకవర్గ ప్రజల బలమైన ఆకాంక్షను శ్రీయుతప్రభుత్వం వారి దృష్టికి తీసుకువెళ్లి గత మాదిరిగానే ప్రకాశం జిల్లాలోనే కందుకూరుని కలిపి ప్రజలకు మేలు చేయగలరని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు వెనువంటనే కందుకూరు నియోజకవర్గంను ప్రకాశంలో కలపాలని అన్నారు. అప్పటి స్థానిక వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే మానుగుంట మహీదర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు అందరూ ప్రకాశం జిల్లాలోని కందుకూరు ను ఉంచాలని రాతపూర్వకంగా కలెక్టర్కు వినతిపత్రం కూడా ఇచ్చారు. ఇప్పుడు అదే బలమైన కోరికతో నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ గారి ఆదేశాల మేరకు ఈ వినతి పత్రం అందిస్తున్నాము అని అన్నారు .వినతి పత్రం అందించిన వారిలో వైఎస్ఆర్సిపి నాయకులు జిల్లా జనరల్ సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ కమిటీ సహాయ కార్యదర్శి గణేషం.గంగిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, మండల అధ్యక్షులు ఈదర రమేష్, మేధావుల సంఘం జిల్లా అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చీమల వెంకటరాజా, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వల్లూరి కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా సెక్రెటరీ గేరా మనోహర్, పట్టణ ఉపాధ్యక్షులు తలపనేని గోపి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుమాటి. కోటయ్య, సీనియర్ నాయకులు ఉప్పుటూరు నాగేశ్వరరావు, డాక్టర్ బద్దిపూడి జయరావు, అప్పనబోయిన రాజేష్, షేక్ మహబూబ్ బాషా, జిల్లెలమూడి.కోటేశ్వరరావు, కానాల శివప్రసాద్, షేక్ సుల్తాన్, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్ మోహన్ రెడ్డి, గోగినేని రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల పి.సి.బి డిజైన్



ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో వారం రోజుల పి.సి.బి డిజైన్ , ఫాబ్రికేషన్ వర్క్ షాప్ క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి విద్యార్థుల్లో క్రియేటివ్ ఆలోచనలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో వారం రోజులపాటు పి.సి.బి డిజైన్ అండ్ ఫాబ్రికేషన్ వర్క్షాప్ నిర్వహించబడింది. ఈ వర్క్షాప్లో ఈ.సి.ఈ ఈ.ఈ.ఈ రెండవ సంవత్సరం విద్యార్థులు పాల్గొని ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డుల రూపకల్పన, తయారీ పద్ధతులు, సర్క్యూట్ అనాలిసిస్ వంటి అంశాలను ప్రాక్టికల్గా నేర్చుకున్నారు. ఏపీ ఎస్ ఎస్ డి సి ఇన్స్ట్రక్టర్ రుబీనా కళాశాల వర్క్ షాప్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి, మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఆవిష్కరణాత్మక సర్క్యూట్లు రూపొందించి ప్రాక్టికల్ నైపుణ్యాన్ని పెంపొందించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల సెమినార్ హాల్లో జరిగిన వాలెడిక్టరీ కార్యక్రమంలో కళాశాల కారెస్పాండెంట్ డా. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో కోర్ బ్రాంచ్ విద్యార్థులకు దేశవ్యాప్తంగా పెద్ద స్థాయిలో ఉద్యోగావకాశాలు వస్తున్నాయని, విద్యార్థులు ఆ అవకాశాలకు సన్నద్ధమయ్యేలా చేయడమే ఈ వర్క్షాప్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి సాంకేతిక కార్యక్రమాలు ప్రకాశం విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తెస్తూ వారిని ఇండస్ట్రీ రెడీ గా తీర్చిదిద్దుతాయని ఆయన అన్నారు. ప్రిన్సిపాల్ డా. రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కొత్త ఆలోచనలతో పి.సి.బి లు రూపొందించడం ద్వారా సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించుకోవడంతో పాటు దేశాభివృద్ధికి కూడా తోడ్పడాలని సూచించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఈ వర్క్షాప్ ద్వారా ప్రాక్టికల్ అనుభవం పెరిగి రియల్ టైమ్ సర్క్యూట్ డిజైనింగ్పై విశ్వాసం పెరిగిందని, ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల యాజమాన్యానికి విభాగాధిపతులకు ధన్యవాదాలను తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా డా. విజయ్ శ్రీనివాస్ మరియు డా. రవి కుమార్ కలిసి ఇన్స్ట్రక్టర్ రుబీనాను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.ఈ హెడ్ డా. గద్దె సురేష్, ఈ.ఈ.ఈ. హెడ్ డా. మీరా షరీఫ్, మస్తాన్ వలి, రామకోటేశ్వరరావు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.




# 5న కార్తీక దీపోత్సవం



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూ రు, శ్రీ అంకమ్మ తల్లి దేవస్థానం బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ అంక మ్మ తల్లి అమ్మ వారికి అభిషేకం, దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న మహా శివలింగం నకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరుగుతుందనీ ఈ ఓ కార్తీక్ తెలిపారు. సాయంత్రం దేవాలయ ఆవరణలో కార్తీక దీపోత్సవం జరుగుతుందనీచెప్పారు.భక్తులు దీపాలను వెలిగించి శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరనీ తెలియజేశారు.

# కోటి సంతకాల సేకరణ



క్రైమ కౌంటర్ న్యూస. ప్రకాశం జిల్లా....
వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం,నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ఆధ్వర్యంలో మార్కాపురం గడియార స్తంబం సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు , పాల్గొన్నారు.కోటి సంతకాల ప్రజా ఉద్యమం.ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.....

# ప్రభుత్వనికి విన్నపం

**మార్కాపురం భగత్ సింగ్ కాలనీ 16 వ వార్డ్ నివాసితులు ప్రభుత్వనికి విన్నపం**



క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....
మార్కాపురం లో కంభం చెరువు నుండి మార్కాపురం చెరువుకు వచ్చే వరద నీరు వల్ల భగత్ సింగ్ కాలనీకి వరద నీరు వచ్చింది. మార్కాపురం చెరువుకు సుమారు ఒక కిలోమీటర్ నుండి మురికి చెత్త చెదారం పేరకపోయి దుర్వాసనతో ఇక్కట్లు ఇక్కడ దాదాపు 100 గృహములు పైగా నాలుగు అడుగుల మేర నీళ్లు నిలిచిపోవ డం జరిగింది. మార్కాపురం చెరువుకు వెళ్లే సప్లై కాలవ కట్ట పైన ఆక్రమణ ఎక్కువ గా ఉన్నవి. ఆక్రమణ దారులు ఎక్కువగా నివాసములు ఏర్పరచుకొని మార్కాపురం చెరువుకు నీరు వెళ్ళటం లేదు కాలువ కట్ట వెంట నివాసం ఏర్పరచుకొని మురికి నీరు చెత్తాచెదారం అంత కాలవలోకి వెళ్లడం వలన చెరువుకు నీరు వెళ్లడం లేదు మత రాశి కాలనీ బ్రిడ్జి వద్ద నుండి చెరువుకు ఒక కిలో మీటర్ మేర 10 అడుగుల మేర మురికి నీరు తీస్తే చెరువు నిండుతుంది. అలాగే చెరువులో కూడా కంప చెట్లు విపరీతంగా పెరిగినందువలన నీరు చెరువుకు చేరడం లేదు చెరువులో కూడా పూడిక తీయగలరని మనవి ప్రభుత్వం వారు అక్రమానదారులపై తగు చర్యలు తీసుకోగలరని భగత్ సింగ్ కాలనీ వాసుల కోరుతున్నారు....

# ఘనంగా తిరివీధి వెంకటస్వామి 5వ వర్ధంతి





పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామంలో దివంగత తిరివీధి వెంకటస్వామి 5వ వర్ధంతి కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరివీధి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీలోని ఇరిగినేని నగర్, పోతవరం, జంగాలపల్లె, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు తినుబండారాలను తిరివీధి హజరత్, దారపనేని నరసింహనాయుడు తిరివీధి వెంకటస్వామి జ్ఞాపకార్థం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరివీధి వెంకటస్వామి గ్రామంలో సౌమ్యులు, అజాతశత్రువు,మంచికి మారుపేరు అని కొనియాడారు.

# మహా కుంభాభిషేక మహోత్సవంలో డాక్టర్ ఉగ్ర

ఘనంగా శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి మహాకుంభాభిషేక మహోత్సవం

పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ :-పామూరు విరాట్ నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ గోవిందాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థాన మహా కుంభా భిషేక మహోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేకువ జాము నుంచే ఆలయ అర్చకులు గణపతి పూజ, హోమాలు, స్వామివారికి అభి షేకాలు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొ రేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ, పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూర్ణాహుతి హోమం, స్వామివారి పూజలో పాల్గొన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. విచ్చేసినటువంటి భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. స్వామి వారి కుంభాభిషేకం మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పోలీస్ సిబ్బందికి ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు.

3 లో

# మహా కుంభాభిషేక మహోత్సవంలో డాక్టర్ ఉగ్ర



ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుగారు, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన మరియు పామూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నొస్సం నాగేంద్ర చారి, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ మహిళా సంఘం అధ్యక్షరాలు వినుకొండ శ్యామల, పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మాజీ టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు పందిటి హరీష్, పామూరు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థాన చైర్మన్ దొరసానచారి, దేవస్థాన గౌరవ అధ్యక్షుడు రామాచారి,మాజీ విశ్వబ్రాహ్మణ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెరమన విజయ్ కుమార్ చారి, దేవస్థాన కమిటి సభ్యులు పెనువర్తి రాజా, సుకేష్ , శివ, బాల బ్రహ్మచారి, బాలబ్రహ్మం, శేఖర్, ప్రసాద్ విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు, పామూరు మండల ప్రజలు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శనగ విత్తనాలు మంజూరు!

శనగ విత్తనాలు మంజూరు! ఏవో కె వి శేషారెడ్డి


క్రైమ్ కౌంటర్ ప్రతినిధి వలేటివారిపాలెం పోకూరి మాల్యాద్రి,మండలంలో సుమారు 1058 క్వింటాళ్ళ శనగ విత్తనాలు జిల్లా వ్యవసాయ అధికారి కేటాయించారనీ ఏ ఓ. కెవి శేషారెడ్డి తెలిపారు. ఇందులో 1050 క్వింటాళ్ళ కాక్-2 రకం 8 క్వింటాళ్ళ జేజి-11 రకం అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కే.వి. శేషారెడ్డి ఒక ప్రకటనలో తెలియచజేసారు. శనగ విత్తనాలు క్వింటాళ్ళ రూ.7800 లని ప్రభుత్వం రూ. 1950 ల సబ్సిడీ పోను క్వింటాళ్ళ 5850 రూపాయలకి అందిస్తున్నారని తెలిపారు. కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్ర సిబ్బందినిసంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

# మహిళలు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు..



లూనా జాబిన్(టిడిపి నాయకురాలు)

పామూరు, నవంబర్ 3. క్రైం కౌంటర్ మన భారతీయ సాంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, మహిళలు ఏ అంశంలోనూ తక్కువ కాదని భారతీయ మహిళ క్రికెట్ జట్టు నిరూపించిందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు లూనా జాబిన్ అన్నారు. ఈ సందర్భంగా లూనా జబీన్ మాట్లాడుతూ మహిళల వన్ డే వరల్డ్ కప్ అద్భుతమైన ఆల్ రౌండ్ ప్రదర్శన తో సమష్టిగా రాణించి ఫైనల్ లో గొప్ప విజయాన్ని కైవసం చేసుకొని చరిత్ర సృష్టించిన భారత మహిళా క్రికెట్ జట్టుకు లూనా జబీన్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులందరూ ఈ ప్రదర్శన చూసి పులకించిపోయారు. ప్రపంచానికి భారత మహిళ శక్తి ఏమిటో చాటి చెప్పిన శుభ సందర్భం. దేశ మహిళా క్రికెట్ రాబోయే రోజుల్లో ఓ మేలి మలుపు తిరగడానికి ఈ అద్భుత విజయం పనిచేస్తుంది. రాబోయే రోజుల్లో ఈ విజయం పరంపర కొనసాగాలని కోరుకొంటూ కెప్టెన్ హర్మాన్ ప్రీత్ కౌర్ కు, మిగతా జట్టు సభ్యులకు నా అభినందనలు తెలియజేస్తున్నాననీ లూనా జబీన్ అన్నారు.



టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా... పందిటి హరీష్

పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ పామూరు పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకులు పందిటి హరీష్ ను కనిగిరి టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి వాణిజ్య విభాగ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి విజయానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ముస్లిం మైనారిటీ నాయకులు



పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్

పామూరు సిఎస్పురం రోడ్డు నందు అనారోగ్యంతో బాధపడుతున్న సయ్యద్ బాదుల్లాకు హాస్పిటల్ వైద్య ఖర్చులనిమిత్తం 12500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో తె.దే.పా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, మండల ముస్లిం మైనార్టీ నాయకులు కావేరి రసూల్, టౌన్ మైనార్టీ నాయకులు మోబినా మౌలాలి, కోడిగుంపల నాయబ్ రసూల్, సలాం షేక్ ఖాజా మొద్దీన్, పఠాన్ ఖాజావలి, షేక్ హుస్సేన్, షకీబ్, నసీర్, బాదుల్లాబీ, పాల్గొన్నారు

# శేషయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన దద్దాల




పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్

పామూరు మండలం దొడ్డ వెంకటపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చింతలచెరువు శేషయ్య(65) గుండెపోటు కారణంగా చనిపోయారు. మధ్యాహ్నం చనిపోయిన విషయం సోమవారం ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, మృతి పట్ల కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సంతాపం తెలిపారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. శేషయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పామూరు మండల పార్టీ నాయకులు గంగసాని హుస్సేన్ రెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి, కల్లూరి రామిరెడ్డి, కోట వెంకట కృష్ణారెడ్డి,దేవిరెడ్డి జనార్ధన్ రెడ్డి, గోగిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, గోగిరెడ్డి తిరుపతి రెడ్డి, పోలాక సిద్ధారెడ్డి, ఉడుముల మధుసూదన్ రెడ్డి,చల్లా నారాయణ, కోటపాటి మాలకొండయ్య, కోటపాటి రామయ్య, సూరీపోగు నారాయణ,సీధనబోయిన గిరిబాబు, ఉడుముల రమణయ్య, ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, చల్లగాలి గురవయ్య, చల్లగాలి వెంకటేశ్వర్లు, గోగిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఉడుముల లక్ష్మీరెడ్డి,రాచగొర్ల గురుప్రసాద్, రేగలగడ్డ మాల కొండయ్య, అండ్రా గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు



వంగవీటి రాధా బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుపాటి వెంకటేష్

పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ వంగవీటి మోహన్ రంగ తనయుడు, బెజవాడ పులిబిడ్డ వంగవీటి రాధా బాబు కి ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కమిషనర్ అనూషకు శుభాకాంక్షలు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూ రు, మొంథా తుఫాను కారణంగా మున్సిపాలిటీ పరిధిలో కురిసిన భారీ వర్షాల సమయం లో ప్రజల పట్ల ఉన్న బాధ్యత తో అమితమైన కృషి తో ఎటువంటి నష్టము వాటిల్ల కుండా నిత్యం కష్టపడి పనిచేసిన మునిసిపల్ కమీషనర్ అనూషకు రాష్ట్రం లోని 78 మున్సిపాలిటీలలో తుఫాన్ సమయం లో ప్రజలకు సహాయ సహకారాలను అందించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్ర నాయుడు చేతుల మీదగా పురస్కారం అందుకున్నారు. మున్సిపల్ కమీషనర్ అనూష ను కలిసి అభినందనలను తెలియ జేశారు.

# లోన్ రికవరీ ఏజెంట్ల అవగాహన సదస్సు నిర్వహించిన.



డిఎస్పి ఈ సాయి ఈశ్వర్ యశ్వంత్

కనిగిరి/పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డి.ఎస్.పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్ ,కనిగిరి సీఐ షేక్ ఖాజావలి , పామూరు సిఐ ఎం శ్రీనివాసరావు , కనిగిరి ఎస్ ఐ టి శ్రీరాం , వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని , హెచ్ ఎం పాడు ఎస్సై మాధవరావు పామూరు ఎస్సై కిషోర్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో కామన్ సర్వీస్ సెంటర్ ఆపరేటర్లు, ఆధార్ కార్డుతో డబ్బు విత్ డ్రా చేసే సెంటర్ల ఆపరేటర్లు, ప్రైవేటు మరియు ప్రభుత్వ బ్యాంకుల ఆధీనంలో పనిచేసే లోన్ రికవరీ ఏజెంట్లతో కనిగిరి పోలీస్ స్టేషన్ ఆవరణలో వారందరికీ సమావేశం ఏర్పరిచి ప్రస్తుతం ఆధార్ కార్డుతో మరియు ఇతర గుర్తింపు కార్డులతో డబ్బులు విత్ డ్రా చేసే సందర్భాల్లో జరుగుతున్నటువంటి మోసాలు, లోన్ రికవరీ ఏజెంట్లు నిర్వహించు విధుల గురించి అవగాహన కల్పించి అందరూ కూడా చట్ట ప్రకారం విధులు నిర్వహించవలెనని అట్లా కానీ ఎడల పోలీసు వారు తీసుకుని చట్టపరమైన చర్యలకు పూర్తి బాధ్యులని అవగాహన కల్పించడం అయినది

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసిన..

4 లో

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేసిన..




పి రవికుమార్ (మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్)

పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ పామూరు పట్టణంలోని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులనుదర్శి మోటార్ వాహనముల తనిఖీ అధికారి పి రవికుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీలు చేశారు.నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్న పాండిచ్చేరి రిజిస్ట్రేషన్ ఉన్న బస్సులో అత్యవసర ద్వారం ముందు బర్త్ ఉండటం తో దాన్ని సీజ్ చేసి పామూరు పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా పామూరు నుంచి తీ రుగుతున్న అన్ని ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఎంవీఐ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి బస్సులో అత్యవసర ద్వారం వద్ద ఎలాంటి సీట్లు ఉండ రాదని, అగ్ని మాపకసిలెండర్ల పనితీరును పరిశీలించారు.ప్రభుత్వ నిబంధనలు అ తిక్రమించి వాహన పత్రాలు సక్రమంగా లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చిన్నారుల ప్రాణాలకు రక్షణ కల్పించరా..



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి వలేటివారిపాలెం పోకూరి మాల్యాద్రి మండలంలోని అయ్య వారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రములకు వెళ్లే దా రికి ఇరువైపుల చిల్లచెట్లతో మూసుకుని ఉన్నాయి. పాఠశాల, అంగన్వాడి కేంద్రాల లో చిన్నారులు, విద్యార్థులు ఉన్నారు. విష సర్పాలు బెడద వలన చిన్నారుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత ఆయా శాఖల అధికారులు చింతించిన ప్రయోజనం ఉండదు. ప్రాణ నష్టం జరిగితే సంబంధిత అధికారులు బాధ్యత వహించవ లసివస్తుందని పలువురు పేర్కొన్నారు. ఎండిఓ శంకర్రావు తో సమస్యను ప్రస్తావించగా చిల్లచెట్లూ ను తొలగించడానికి చర్యలను తీసుకుంటామని చెప్పారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తొలగించాలని ప్ర జలు కోరుతున్నారు.

# కష్టపడిన వారికి టిడిపి పార్టీ అండగా ఉంటుంది..



## బొలా నరసింహారావు (టిడిపి మండల అధ్యక్షుడు)

పామూరు, నవంబర్ 3, క్రైం కౌంటర్ టిడిపి పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని పామూరు టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహ రావు అన్నారు.కంబాలదిన్నె గ్రామంలో సోమవారం కళ్యాణ మండపము నందు కేఎస్ఎస్ సభ్యుల మీటింగ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నం రమణయ్య అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహ రావు పాల్గొన్నారు. సం దర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి పార్టీ అ న్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, మండలంలోని ఏ సమస్య ఉన్న కార్యకర్తలు తనకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభా వంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరసుమల్లి ప్రభాకర్, ఇర్రి కోటిరెడ్డి, గోళ్ల వీరబా బు ఓరుగంటి సుబ్బమ్మ ,గద్దె మోహన్, కమ్మ బాలకృష్ణ, వర్ధినేని వెంకటేశ్వర్లు, పా న్నగంటి పెద్ద రోశయ్య, నల్లబోతుల జయమ్మ, ఏలూరి నరసింహార రావు, ఏలూరి మాధవరావు, ఉడత కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించరా..



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి గుడ్లూరు, మండల కేంద్రమైన గుడ్లూరు బస్టాండ్ లో వాహ నాలురాకపోకలనుచేయాలంటే ప్రజలు వాహన చోదకులు తీవ్ర ఇక్కట్లకు పడుతు న్నారు. తరుచూ ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలున్న నానా అగచాట్లు పడుతున్నారు. ఉ దయము, సాయంత్రము వేళలలో ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు బాధలు అన్నీ, ఇన్ని కావు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి బస్టాండ్ సెంటర్ లో సిబ్బందిని నియమించి వాహనాలు రాకపోకలు చేసే విధంగా చర్యలను చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# యువకుడు మృతి




ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,ఇటీవల పట్టణంలోని కెనరా బ్యాంక్ వద్ద బైక్, ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రవితేజ సోమవారం రాత్రి మృతి చెందా రు. వైద్య సేవలను పొందుతూ ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లో పొందుతూ మృతి చెందాడు.

# పెద్ది ఫస్ట్ సింగిల్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న లేటెస్ట్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ అందాల భామ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ షాట్ గ్లింప్స్, చెర్రీ ఫస్ట్ లుక్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఇటీవల అచ్చియ్యమ్మగా జాన్వీ పాత్రను పరిచయం చేశారు. ఫస్ట్ సింగిల్ అప్డేట్ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎ దురు చూస్తున్న తరుణంలో, చెర్రీ తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టారు. 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఫస్ట్ సింగిల్ రాబోతోందని రామ్ చరణ్ చాలా రోజుల క్రితమే ట్వీట్ చేశారు. దీంతో ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఏఆర్ రెహ మాన్ ఎలాంటి ట్యూన్లు ఇచ్చారో అని అందరూ ఎగ్జైటింగ్ గా ఉన్నారు. మొదటి పాటగా చరణ్ - జాన్వీలపై షూట్ చేసిన ఓ మెలోడీ గీతాన్ని రిలీజ్ చేస్తారంటూ గ త కొన్ని రోజులుగా టాక్ నడుస్తోంది. ఇలాంటి టైంలో రెహమాన్, బుచ్చిబాబు, సింగర్ మోహిత్ చౌహాన్ ఉన్న ఓ పిక్ ని చెర్రీ సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఏం వండుతున్నారో కాస్త చెప్పండయ్యా అని పేర్కొన్నారు. రామ్ చరణ్ పోస్టుపై ఏఆర్ రెహమాన్ స్పందిస్తూ ''చికిరి చికిరి' చరణ్ గారు'' అని సమాధానమిచ్చారు. 'చికిరి సార్' అంటూ బుచ్చిబాబు ఫైర్ ఎమోజీని పోస్ట్ చేశారు. దీంతో మోహిత్ చౌహన్ పాడిన 'చికిరి చికిరి' అనే సాంగ్ ను ఫస్ట్ సింగిల్ గా లాంచ్ చేయబోతున్నట్లు క్లారిటీ వచ్చేసింది. చెర్రీ షేర్ చేసిన పిక్ చూస్తుంటే, మోహిత్ - రెహమాన్ - బుచ్చిబాబు కలిసి ఏదో స్పెషల్ మ్యూజిక్ వీడియో ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నవంబర్ 8న రెహమాన్ హైదరాబాద్ లో నిర్వహించే మెగా కన్సర్ట్ లో సర్ప్రైజ్ ఉంటుందని మేకర్స్ ఇది వరకే ప్రకటించారు. రేపో ఎల్లుండో దీనికి సంబంధించిన అనౌన్స్ మెంట్ వచ్చే అవకాశం ఉంది.



ఉత్తరాంధ్ర బ్యాక్‌డ్రాప్‌లో స్పోర్ట్స్ కథాంశంతో 'పెద్ది' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో రామ్ చరణ్ ఊర మాస్ లుక్ లో కనిపించనున్నారు. కన్నడ నటుడు శివరాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మీర్జాపూర్ దివ్యేందు శర్మ, జగపతి బాబు ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. 2026 మార్చి 27న ఈ పాన్ ఇండి యా సినిమా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్ప ణలో వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# అనన్య నాగళ్ల అందాలు..



'మల్లేశం' చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైన అచ్చ తెలుగందం అనన్య నాగళ్ల తన అందంతో అభినయంతో యువ హృదయాలను కొల్లగొట్టింది. ఇటీవల కాలం లో సినిమాలలో కంటే సోషల్ మీడియాలో ఎక్కువగా కనిపిస్తోంది. లేటెస్టుగా అన న్య పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు నెట్టింట రచ్చ చేస్తున్నాయి. ఎర్రటి మినీ స్కర్ట్‌లో అ మ్మడి అందాలపై నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. నెట్టింట వైరల్ అవు తున్న అనన్య నాగళ్ల కొత్త ఫోటోలను మీరూ చూసేయండి.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at Crime Counter Office, Opp Parivarthana school, Narasaraopate Road, Sattenapalle, AP. 522403. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com